కథానిక

# పాపయ్యా తిరిగొచ్చాడు

మా. గోఖలే

దేశాంతరాలెళ్లిన పాపయ్యా తిరిగొచ్చాడని—దీపాలమాశలో పెట్లదిమ్మ పగిల్నట్టు—వూళ్లో యావత్తు జనానికీ టక్కీ మని తెలిసింది.

నూర్పిళ్లయిపోయినై. నారుమళ్లకి యింకా యవదానం వుండది. పయిటేల బువ్వలిన్న జనం ఆసెట్టు యీసెట్టు కింద సల్లపట్టున పడుండి అది దను కుంటూ లోకాభిరామాయనం మాట్టాడు కుంటుండే యవదానంలో — యీ సమాశారం వూరంతా గబ్బ లెగిసింది.

వూరిబయట వాళ్ల యింటికి యివకాడ సింత సెట్టు కింద కూకునుండ పాపయ్యను గొడ్డపిల్ల కాయ కొండయ్యా సొష్టంగా సూశాడు.

ఏ కైలాస సికరాలమీదనో వుంటా వుండ చ్చను కుంటుండ పాపయ్య ఆవజాన ఆడకూకుని ఒక్క కొండయ్యా కళ్లకు అగుపియటం బోహు పెమాదకరమైన యిశేషం— కొండయ్యా బోడ్లో గెజ్జల గుత్తి గెల్లుమంది— కోటయ కొండ తిర నాళ్లో రంకుల్రాటమ్మీన తిరిగినట్టు తిరిగాడు కొండయ్యా వూరంతా.

'ఓరి చుబ్బయ్యోవ్, ఓరి లచ్మాయోవ్, ఓరి బెమ్మయ్యోవ్' అనుకుంటూ పలకరిచ్చు కుండ జనం— యింకూసేపిట్లో వూరి బయట సింతసెట్టు కింద కొచ్చి వాలారు కాకులకు మల్లే రెప రెప లాడ్తా.

'అరవమాకండి——'

'తోత్తారేందిరా——'

'ఎహె జరుగాతలికీ——'

'ఇదిగో చుబ్బయ్యోవ్ నీ పాంకర్ర కాళ్ల మయాన పెట్టకుండుంటా?'

'ఈ రంగమ్మ యీడెందుకంటా ఎలిక్కి మల్లే—'

'నువుండలా తొండకిమల్లే—'

'జెముడుకాయ మొగం నువ్వూ— ఎహె తెగూ—'

'కి య్యోవ్—'

సల్లగా జనం మద్దెనుంచి లెగిసి నుంచున్న దొక యిగ్రహం— అంతే— యాడ దొంగ లాడ గబ్సీప్ ... ఆ నుంచుండది ఈస్పెరుడు.

'మీా య వా రం సా నా సే పు ట్ను ం చి సూత్తుండా. యిదిగో లెగిసి సెబుతుండా-ఆ మీాన మీాయిట్టం.' అన్నాడు ఈస్పెరుడు, బుజం మీాన కండవా నడుంసుట్టూతా బిగతీస్తా.

'ఇగనేం ఈస్పెరుడు యీడే వుండాడే! యిగ మాట్టాడక్లే జనం." అనుకున్నారు కాత్తె సుమారయిన పెద్దమడుసులు.

ఆ వజాన యాడ సప్పుడు ఆడ సప్పబడి, ఒచ్చిన పనేందని సప్పున అనిపిచ్చినట్టయి - ఒక్క పాలిగా ఆసెట్టుకింద కూకునుండ మడిసికల్లి జనం దుష్టి మల్లింది.

సింత సెట్టుకు ఓరగా ఆనుకుని, నడుంమీాన కుండా— కాలుమీాన కాలేసుకునుండ మోకా ల్దాకా— కండవా బిగించి, కుడిపంటిన బట్టినసుట్ట ఏటవాలుగా నిలబడి కాల్తావుంటే, ఆ మైకంలో కళ్లు మూసీ ముయ్యక ఆ వజాన ఆలోసెనల్లో కూకునుండ పాపయ్యను వైనంగా సూశారు జనం.

'బ త్తిలో వుండట్టుంది.'

'అట్టనేవుండది మొగం.'

'మరి గోసాయోళ్ళకి మల్లే లేడే!'

'గెడ్డం నిన్నో మొన్నో గీకిచ్చినట్టుం దసె!'

'దేశాలమీాన కెల్లినోర్ని ఎటుగా సూడాలో మనకు తెలవదు గందా!'

'వుండండి—అ ర వ మా క ం డి, కళ్లు తెరుత్తు న్నాడు—'

'యావత్తు పెపంచక నాశనం!' అంటా గబు క్కున కళ్లు తెరిసిన పాపయ్యా, సుట్టదీసి తుబు క్కున వుమ్మూస్తా, కూకునుండ జనంమీానకు సటుక్కున సూటిగా సూశాడు సూపు, కళ్లు మెరిపిస్తా.

సెట్టు మయాన కిరిగి సెత్తిన పడ్డట్టయింది జనానికి.

'ఇదిగో పాపయ్య మావాఁ నువు దేశాంతరాలమీనకెల్లి ఆడాడ యింతలూ యిసేసాలు తెలుసుకుంటా వుంటావని మాకు తెల్సు. ఎప్పుడయితే నువు మనూరు తిరిగొచ్చావని తెల్సిందో, అది గప్పుడే యీడకు లగెత్తుకుంటా వొచ్చి కూకుండాం. మరి నువు ఆదేందో అటనే ఆలోసిత్తా కూకునికూకుని-గబిక్కున లెగిసి 'యావత్తు పెపంచకనాశనం' అంటూ తుబుక్కున వుమ్మేశావు. మరా నాశనమేందో, దాని యవారమేసువంటిదో, యీడ సబజేసి కూకుండ జనానికి వైనంగా తేల్సి సెప్పంది మా పానాలు అటనే కొట్టాడుకుంటా వుంటయ్యని నువు నమ్మాల్సిందన్నమాట-యిగనే కూకుంటున్నా.' అని సెప్పేసి ఈస్సెరుడు కూకుండాడు.

సగం సగం నవుకుంటా సుట్ట మళ్ళీ పంటిబట్టి కళ్లు మూసుకుండాడు పాపయ్య.

'మళ్ళీ కళ్లు మూసుకుండా డేం?'

'యట్టనబ్బా?'

'దొబ్బున తెరుత్తే బాగుండును!'

'మడిసిలో ఏందో వుండది మరి-'

'స్—అరవమాకండి—'

'యుద్దాం!' అన్నాడు పాపయ్య కళ్లుదెరిసి అట్టనే సూత్తా.

ఒక్కపాలి - ఎనక్కు వొరిగిన జనం-మళ్లీ వైనంగా కూకుంటూ ఒకరిమొగం ఒకరు సూసుకుండారు పాపయ్య అన్నమాటకు.

'యుద్దమంటే?' అన్నాడు జనంలో ఒక మడిసి, పాపయ్య మాట సివరకంటా రావల్సిందే నన్నట్టు.

'యుద్దమంటే మీ కెవురికైనా తెల్సా?' అన్నాడు పాపయ్య.

'తుపాకి గురిసూసి కొట్టుకునే దేగా?'

'ఇమానాల మీన్నుంచి బాంబులేసేది గాదంటయ్యా?'

'పిరంగులుకూడా వుంటయి లేండయ్యోవ్-'

'టాంకు బళ్ళో—?'

'టాంకుబండి బయల్దేరిదంటే దారి మయాన ఎసువంటి మనగాడికొండ అడ్డాం వొచ్చినా యిరగదోసుకుంటా ఎల్లిపోవల్సిందే నంట-యిగ మడ్సులగిడ్సుల మాట అడగమాకండి.'

'అది గంతేగా యుద్దమంటే-ఏం పాపయ్య మావాఁ?'

'అదెంత యుద్దాం! అది నిన్నమొన్న జరిగిన యుద్దం అయితే!' అన్నాడు పాపయ్య.

'అంటే?'

'అంతకన్న మనగాడ్ది యింకేడన్నా వుండదెట్టా?'

'ఇంక యాడన్నా వుంటే మనకి తెలవదంట్రా?'

'ఓరి పోరా ఎర్రిమొగవాఁ! ఈనేందో యీడ కూకుని యాడేడో జరిగే యుద్దాలు సూత్తాడంట! అట్టాటియన్నీ ఆడీడదిరిగే పాపయ మావఁ లాంటోళ్ళకి తెలవాల్సిందే!'

'ఓరి పోరా గుడ్డిమొగవోఁడా! మొన్న జరిగిన యుద్దం పెపంచయుద్దం గదంట్రా? అంతకన్న మనగాడి యుద్దమైతే మనకి తెలవకుండా ఎట్టపోద్దీఅంటా?'

'తసదియ్య ఎంకయ్య పాయింటు లాగేడే!'

'ఓర్నీ మడుసులు పడిసావ- అవతల పెద్దమడిసిని మాట్లాణ్ణియరేం?'

'పాపయ్య మావేఁగా ఆడిగింది యుద్దం ఆంటే మీకు తెల్సా అనీ?'

'ఓర్నోరు ముయరా కుంటోడా- అయితే పాపయమావాఁ మొన్న కొట్టుకున్న యుద్దం అదెంకదయితే అంతకన్న మనగాడ్ది యింకేడున్నదంటావ్?" అన్నాడు ఈస్సెరుడు.

'వున్నదని నేనన్నదే' అన్నాడు పాపయ్య.

'అదేంది మళ్ళీట్టంటాడూ!'

మరి యిగనేంది పాపయమావాఁ?'

'అదేందో కొత్తై బయటికి రానీవయ్యా?'

'ఏహే వుండండి సిడిపోతులకు మల్లే- ఆఁ యిగనువు కానీ పాపయమావాఁ.' అన్నాడు ఈస్సెరుడు బిగులూదినట్టు.

'ఇంకో యుద్దం వొచ్చుద్ద న్నమాట'. అన్నాడు పాపయ్య తుబుక్కున వుమ్మేస్తూ

'చా!'

'నిజంగా నంటయ్యా?'

'ఆఁ—'

'బలే!'

'రావల్చిందే!'

'ఏంథమ్మా రానిచ్చేదీ- పొడవంఁడా-'

'ఈపాలి నీలమీన బూమి మిగల్దు.'

'వుండండి వుండండి- అయితే పాపయ మావాఁ ఆదేందో యింకా యివకాడికి రాందే మా లావు యుద్దె మంటుండావే- మరి నీకు అదెట్టు తెల్చింది?'

'ఆర్నీ- యెంకయ్య పాయింటు లాగాడు!'

'సెబుతున్నా యినండి. తెల్లోళ్లన్నారు-' సెబుతున్నాడు పాపయ్య.

'సానామం దుండారు-'

'అమెరికానోరుండారు' చెప్పాడు పాపయ్య.'

'ఔనూ.'

'ఆళ్లకాడ కొండలంత బాంబులుండయ్యంట. ఆట్ని యాటబాంబు లంటారంట-'

'అంటే యాటను కోసినట్టు కోసుద్దన్నమాట.'

'మద్దెన మాటరానీకండి- ఆ యాటంబాంబు అట్టయిమానంమీన్నుంచి ఏసే యెయ్యక తలికే బద్దలయిన బద్దలవటం అయిదుమైళ్ళ సదరపుమేర ద్రావకం కరిగినట్టు కరిగి యింకాసేపుటికి అట్ట కట్టుకుపోద్దింట- వుండండి-ఆమయిన ఒక పొగ- అంటే వాసన పుట్టుద్దంట; అది పీల్సినవాడు అమయినే నీలక్కపోతాడంట.' అన్నాడు పాపయ్య.

'ఓ యబ్బా!'

'ఇసిత్రంగుండదే!'

'మొత్తం సదునై అట్టకట్టుద్దంటున్నాడుగా.'

'అది కిందటి యుద్దం సివ్రోజుల్లో శాంపిలుగా సూసిన యవారమన్న మాట-' అన్నాడు పాపయ్య.

'అంటే?'

'అంటే ఏందిరా అప్పటి కది శాంపిలుగా ఏశారంటుంటే.'

'మరి యిప్ప డేమయినట్టూ?'

'ఇప్పుడు దాన్ని తలదన్నిన-అంటే యింకా యెయ్యిరెట్లు మనగాడ్డి కనిబెట్టారంట' అన్నాడు పాపయ్య.

'అళ్ళకేం పని లేదెట్టా?'

'ఓరి వుండరా-పనే వుంటే యీపనేందీ!- అయితే యెయ్యిరెట్లంటే యెయ్యిఅయిదు సదరపు మైళ్లమేర అట్టకట్టుద్దన్న మాటేగా?'

'ఆహా' అన్నాడు పాపయ్య.

'వాసన వుంటదిగా?'

'ఆహా' అన్నాడు పాపయ్య.

'ఏది-ఒక్క బాంబుకు?'

'అంతేగా మరి' అన్నాడు పాపయ్య.

'అయితే కాత్తె సుమారుగా యిట్టాటి బాంబులు యిరవై-యాభై సూసుకుని వొదిలాడంటే ఓల్ పెపంచం అట్టకట్టుద్దన్న మాటేగా?'

'సప్పగా' అన్నాడు పాపయ్య.

సభలో పక్కకి వొరిగిపోతావుండ జనం మళ్లీ కాత్తె నిటారుగా కూకుండారు ఆవిరి వొదుల్తా.

'ఆళ్లింతపని జేత్తారంటా?'

'ఆరి యీళ్లకు ఎరువెయ్యా! మొదులు మొన్నటి యుద్దంలో దెబ్బతిని యిప్పటివరకూ ఓపక్క జనం గీగామంటూ, ఆ వజాన అల్లాడిపోతుండారే-యీళ్లకేమన్నా ఎగతాళి గుండదెట్టా?'

'ఓర్నీ యిల్లు సేలగట్ట యుద్దాన్ని యింత కూడుదిన్నట్టు తింటా కూకు నేవోళ్లకి నువ్వూ నేనూ సెబితే యింటారంట్రా?'

'ఆళ్లకి లాబంవుంటది లేరా.'

'లాబం లేందే మనం సింతంబలి తాగామంటా?'

'మరి అప్పుడేగా ఆయల్దాకా పెద్ద మడిసను కుంటుండ యీ చుబ్బయ్యగోరు గింజ కొలవనని పేసీ బెట్టింది?'

'ఏహె కలకత్తాకాడ ముప్పయి లక్షలమంది వూరకనే ఆవులించి సచ్చారంటా!'

'మన చీతాయికొడుకు రంగాయి, ఈరాయ్ కొడుకు అంజాయి-అరెరెరెరె ఎసువంటి పిల్లలు! యుద్దానికిబోయి అటనే సచ్చిరిగందా!'

'ఆసలిప్పుడు చంగతేంది? రూపాయి బిల్లకు ఏడర్సోళ్ల బియ్యమేగా నర్సిమ్మయ్య కొల్సేదీ! పిల్ల ముండకి ఆయిదంగావల్సి యిట్టబోతే-అసా బిల్లకు ఆయిదం లేదు పొమన్నాడు.'

'ఓర్నీ ఆయిదం దొంగల్దోల మొదులు ఓల్ పెపంచకమే సాపుగా అట్టకట్టుకు పొయ్యే రోజులు వొత్తావుండయ్యంటుంటే యినిపిచ్చుకోడేం మడ్సీ!'

'ఓరి వుండండ్రా ఏకాడికీ ఆయిదం తాగుతా అంటారు గాని అవకాడ పెద్దమడ్సి సెప్పేదేందో సాంతం యినసియరేం ? అయితే పాపయ్యమావాఁ యుద్దం మళ్లీ రావచ్చునంటావు- మరి దానికేం యాలాపాలా వుంటదా లేదా-మరి యీవజాన ఏటుబాంబులేసి జనాన్ని పడగొట్టాపోతావుంటే ఆ ఏసేవాడేం పీక్కుదింటాడూ- దీనికంతకీ తిరుగుడేదుండదో కాత్తె యివరించి సెప్పు పాపయ మావాఁ ?' అని కూకుండాడు ఈస్పరుడు.

'ఇదిగో అబ్బాయిలూ సెబుతున్నా యినండి. యియాల పెపంచ యవారం ఎట్టుండదంటే తీగ లాగుతే డొంకంతా కదిలేటట్టుంది- అంటే పెపంచకంలో ఏమూల నాలుగు పిరంగులు పేల్నా పెపంచకమంతా డబడబ పిరంగులు పేల్తయ్యన్నమాట—అంటే మొత్తం పెపంచకం రెండు పార్టీలు పడ్డయ్యన్నమాట; ఎట్ట పడ్డయ్యంటే- యిదిగో నేను చుబ్బయ్యను సాచి రెండు బాదాననుకో- ఎంటనే చుబ్బయ్య ముటా పాపయ ముటాలు ఆడకాడ తెగిసొత్తయ్యన్నమాట- అదిగంతే యీడకూడా. పోతే కొట్టిందెవురూ, తిన్నదెవురూ అనేకాడే వొచ్చుద్దన్నమాట పేసీ.

అమెరికావోడుండాడు, రస్యావోడుండాడు. యిద్దరూ రగడ్దేలినోళ్లే. ఒకణ్ణి జూస్తే ఒకడికి దొబ్బుడాయి. యిద్దరికీ పెపంచం మొత్తమ్మీన పిలుస్తే పలికేవోళ్లుండారు. అమెరికావోడేమో రస్యావోడు కమ్యూనిస్టోళ్ళను దెచ్చి పెపంచకమ్మీన కొదుల్తున్నాడంటాడు. రస్యావోడేమో అమెరికావోడు కడుపాత్రంతో పెపంచకాన్నంతా తన యాపారం కిందికి దెచ్చుకుని గల్లా కొడ్తున్నాడంటాడు.' అన్నాడు పాపయ్య.

'మంచి మాటన్నాడు. కడుపాత్రం గలోడు ఎప్పుడూ ఎదవే !'

'రస్యావోల్లు పని జేసేవోడికి బూములిత్తారంట్రా-'

'ఈయన సూశాడయ్యా మాలావు ?'

'దాంమంపదెగిరి సావు పెతోల్లు సెప్పుకుంటుంటే ఆమాత్రం తెలవదంట్రా ? ఆమాత్రం తెలవకబోతే పెపంచకంలో యాడేం జరుగుతుండది పేపర్లో రానేరాదుగా. యీ తీగ మాట్టాడే రోజులయితే ఏందో నాకు చెప్పాస్తాడూ !'

'అదేందో గొప్పోళ్ళంతా రస్యావోణ్ణి నమ్మగూడ్దంటూరు- మరి నువ్వూ నేనూ యిట్టనుకుంటాం.'

'అయితే అమెరికావోడు ఎసువంటివాడో ?'

'గొప్పోళ్ళంతా అణ్ణి గొప్పోడంటున్నారు.'

'మరి మొన్నమొన్నటిదాకా యీడ మనల్ని పిక్కుదింటాకూకుండ ఇంగ్లీసోణ్ణి యీడ బోటెక్కిచ్చేతలికి ఎల్లి ఆడిసంకకింద దూరాడంటగా- దేనికనీ ?'

'ఆడికి యీడు నచ్చాడు గావాల్నా !'

'ఇంగ్లీసోడు యాడజేర్తే ఆడమనేసే !'

'ఒరేయ్ నత్తగుల్లలన్నీ ఒకేపుకి సేర్తయ్యంటలేరా ! అమెరికావోడి నైజం యిసువంటిది కాకబోతే యీణ్ణెందుకు చారదీస్తాడూ ? యీ పాలి యిద్దరూ గలిసి మనదేశమ్మీన కొచ్చి ఏటుబాముల్తో సావనూకరుగందా ! ఎనక ఇట్లరువోడు యిట్టనే జేశాడంటలే.'

'ఆ అదెట్టాగూ తప్పదు— మనం సొరగంలో కూకుని మెరక పల్లాలేకాకుండా, అట్టగట్టిన మనూర్నీ సూత్తావుంటామన్నమాట.'

'మరి గొప్పోళ్లంతా యీళ్లని గొప్పోళ్లంటున్నారు గందా !'

'అదిగో ఆడేవుండది వున్నకిటుకంతా !' గబిక్కునన్నాడు పాపయ్య తుబుక్కున వుమ్మేత్తా.

సబంలో జనంసూపు పాపయ్యమీనకు మళ్లింది ఏంది ఏందంటూ.

'మొన్నంటే మొన్న యీ అమెరికావోడు నోటొకటి రాసి గొప్పోళ్లందరి సేత ఏలిముద్దల్లేయించాడంట.' అన్నాడు పాపయ్య.

'ఏందానోటు ?' అన్నారు జనం.

'గొప్పోళ్ళకి పెమాదం వొచ్చింది రాండి రాండని జాబితారాసి ఏలిముద్దల్లెయమన్నాడు.' అన్నాడు పాపయ్య.

'మరి గొప్పోళ్లే మన్నారూ ?' అన్నారు జనం.

'చెబాసన్నారు !' అన్నాడు పాపయ్య.

'ఆ జాబితాలో ఏంవుండదీ ?' అన్నారు జనం.

'జాబితాలో ఏంవుండా ఏలిముద్దర్లేసిన ఒకొక్క గొప్పోడు జాబిలో ఒకొక్క ఏటుబాంబు ఏసు కొచ్చు కున్నాడు.' అన్నాడు పాపయ్య.

'మరి ఇంగ్లీసోడో?' అన్నారు జనం.

'ఆడందరికన్న గొప్పోడు!' అన్నాడు పాపయ్య.

'అయితే మనకిమూడిందిరో ఎంకయ్యన్నా-'

'ఎహె వుండూ యిప్పట్నుంచి సత్తానంటావూ — అయితే రస్యా ఏమంటదీ?'

'అనేదేందిరా కడుపాత్రంసావాలని యీళ్లంటుంటే కడుపాత్రం సావాలని అంటున్న వోళ్లంతాసావాలని అళ్లంటున్నారు.'

'మరిరస్యాకాడ ఏటుబాంబుండదా?'

'రస్యాకాడే ఏటుబాంబుండదని తెలుతే అమెరికావోడు యీ ఏలిముద్దర్ల యవారవే జరగనియకపోను' అన్నాడు పాపయ్య.

'ఎహె వుండండి యుద్దంవొత్తే నువ్వు నేను సేసేదేంది— యిసువంటి సమయంలో మనకాంగిరేసేమంటుండదో సెప్పనియ్యండి.' అన్నారు కొందరు జనం.

'గేందివోరు సెప్పినట్టు సచ్చాగ్రహం సేసుద్ది-'

'దానికేం యాలా పాలా వుండక్కర్లేదెట్టా—?

'ఎహె పాపయమావను సెప్పనియమంటుంటే—' అన్నారు పెద్దమడుసులు.

'తక్కెడ దీసుకుని రెండేపుల రెండు, అరీశెరాళ్లేసి నాయం, అన్నాయాన్ని తూకం తూస్తుందని కాంగిరేసు—' అంటూ కొత్తసుట్ట ఎలిగించి తన కత సెప్పటం మొదలు పెట్టాడు పాపయ్య.

# 'లేదురా నిదురలో లేదురా సుగతి!'

ఈశ్వర్

సాంఘిక సమస్య లనేకం. అందులోనూ వెనుకబడిన భారతీయసమాజంలో లెక్కలేనన్ని. ఇందులో ఒకటి స్త్రీలకు సంబంధించినది. ఈ సమస్య పేరుకు స్త్రీలదైనా నిజానికి సంఘానిది - ప్రతి కుటుంబానిది. సమస్యలో అనేక శాఖోపశాఖ లున్నాయి. దీని నర్థం చేసుకుందుకు ముందుగా అసలు స్త్రీ కూడా ఒక మనిషి అనీ, పురుషుడు- స్త్రీ అనే వాళ్లిద్దరికీ సమాన నామ వాచకం మానవులు అనీ, ప్రపంచంలో స్త్రీకీ, పురుషునికీ ఒకే రకపు ఆలోచనలు, కోరికలు, అవసరాలు, కష్టసుఖాలు వుంటూ ఒకే రకంగా వారిపై ప్రభావం కలిగి వుంటాయనే ప్రాథమిక విషయం అర్థం చేసుకుంటే, జీవితంలో ఆ సమస్యకు సంబంధించిన విషయాలు సులువుగా పరిష్కరించుకుందుకు మార్గం కనబడుతుంది. గౌరవం, అభిమానం, ఆనందం, కష్టం, స్వాతంత్ర్యం, బానిసత్వం——యివన్నీ స్త్రీ పురుష జీవిత పథంలో ఒకే రకమైన అనుభవాన్ని యిస్తాయి.

సాంఘిక చరిత్రలో ఒకొక్క కాలంలో, ఆనాటి పరిస్థితులనుబట్టి, అవకాశాలు, అవరోధాలను బట్టి, పెత్తనంచేసే పెద్దలనుబట్టి, పెద్దల విజ్ఞాన విద్యావకాశాల పరిమితినిబట్టి, ఆర్థిక స్వరూపాన్ని బట్టి అనేక సంప్రదాయాలు ఏర్పాటు చెయ్యబడ్డాయనేది స్పష్టం. ఎప్పుడో మనుషుల్ని గ్రామదేవతలకి బలి యివ్వడం ఘన కార్యంగా భావించారు కాబట్టి యిప్పుడా ఆచారాన్ని అమలు జరపడం సమర్థించం (అంటే, అధిక సంఖ్యాకులం). ఈ నాగరికాభిప్రాయాన్నే ప్రభుత్వం ఒక సమయంలో చట్టంగా చేసింది. ఏదో కాలంలో ఓ దేశంలో ఒక రాజవంశం, పై కుటుంబాలతో వియ్యం పొందుతే రాజరక్తం కలుషితమవుతుందని, అన్నా చెల్లెండ్రకు వివాహం చేసిందంటే,

Source: Press Academy Website, Telugu Swatantra Magazine, May 1949

Disclaimer: This SELECTIVE topic/article/write-up of Madhavapeddi Gokhale gaaru is nostalgic. It has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience.

No intention what so ever of copy right violation is involved.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with due apologies.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/